www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 14 జులై 2025

సాయిపేట పాఠశాలకు రాష్ట్ర స్థాయి గుర్తింపు

ప్రజాశక్తి - కడప అర్బన్

నగర పాలక సంస్థ పరిధిలోని సాయిపేట 8వ వార్డు ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించింది. ఈనెల 10న నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో విద్యార్థులు, తల్లిదండ్రులకు సంబంధించిన ఫొటో ఫ్రేమ్ రూపకల్పనలో ప్రత్యేక ఉపాధ్యాయులు రూపొందించిన చిత్రానికి రాష్ట్రస్థాయిలో అగ్రస్థానం లభించింది. దీనికి సంబంధించి సమగ్ర శిక్ష అభియాన్ రాష్ట్ర పోర్టల్‌లో ముఖచిత్రంగా ఏర్పాటు చేశారు. దీంతోపాటు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాఠశాల ఫొటో చిత్రాన్ని తన స్టేటస్, సామాజిక మాధ్యమాల్లో ట్యాగ్ చేస్తూ పోస్ట్ చేశారు. జిల్లాకు చెందిన పాఠశాలకు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించడం పట్ల జిల్లా విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష అభియాన్ అధికారులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు.

భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలు పెంచే ప్రసక్తే లేదు

- విద్యుత్ వ్యవస్థను వైసిపి సర్వనాశనం చేసింది
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

ప్రజాశక్తి-బద్వేల్ / కాశినాయన

భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలను పెంచే ప్రసక్తే లేదని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. విద్యుత్ వ్యవస్థను వైసిపి ప్రభుత్వం సర్వనాశనం చేసిందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల పాలనలో విద్యుత్ శాఖ పై వైసీపీ ప్రభుత్వం రూ. 1.30 లక్షల కోట్లకు పైగా భారాన్ని మోపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలందరూ పిఎం సూర్యఘర్, పిఎం కుసుమ్ పథకాలను వినియోగించుకోవాలని మంత్రి గొట్టిపాటి కోరారు. బద్వేల్ పట్టణంలోని టిడిపి ఇన్‌ఛార్జ్ రితేష్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో జరుగుతున్న ఆర్‌డిఎస్ఎస్ పనుల్లో అర్టీఎస్ఎస్ పనుల్లో పురోగతిపై అధికారులతో చర్చించారు. జిల్లాలో సబ్‌స్టేషన్ల నిర్మాణం, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీ, గ్రామీణ ప్రాంతాల్లో లో-ఓల్టేజ్ సమస్యలు లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు పగటిపూటనే 9 గంటలపాటు నాణ్యమైన విద్యుత్ అందించాలని స్పష్టం చేశారు. గృహాలకు, పరిశ్రమలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు మంత్రి గొట్టిపాటి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కాశినాయన మండలంలోని బాలాయపల్లిలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని, ఇప్పటికే దీపం పథకం కింద ఉచితంగా మూడు సిలిండర్లను అర్హులైన లబ్ధిదారులకు అందిస్తున్నట్లు మంత్రి గుర్తు చేశారు. దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా తల్లికి వందనం పథకం కోసం ఒక్కరోజే ప్రజల ఖాతాల్లో సుమారు రూ. 10 వేల కోట్లు జమ చేశామని అన్నారు. ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు పథకాన్ని అమలుకు ప్రభుత్వం సన్నద్ధం అవుతోందని చెప్పారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు రూ. 20 వేలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక టిడిపి నాయకులు ఆయనను గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో నరసాపురం సర్పంచ్ భాజావలి, బొజ్జ రోషన్న కాశినాయన మండల ఇన్‌ఛార్జ్ రవీంద్రారెడ్డి, కడప తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఎం.గురివి రెడ్డి, పోరుమామిళ్ల మండల పార్టీ అధ్యక్షుడు భైరవ ప్రసాద్, పోరుమామిళ్ల మండల బిసి నాయకుడు తుపాకుల ప్రసాద్, టిడిపి నాయకులు పోల్ రెడ్డి కృష్ణారెడ్డి విజయ్ కుమార్ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి పంగా రవీంద్రారెడ్డి నరసాపురం ఆయకట్టు ప్రెసిడెంట్ సంజీవ రాయుడు ఈశ్వర్ రెడ్డి కొండ నరసింహారెడ్డి పెట్టి కుంట జయరాం రెడ్డి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు

మంత్రికి ఘన స్వాగతం పలుకుతున్న బాలాయపల్లి టిడిపి నాయకులు

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్
- సమ్మెలో భాగంగా కార్పొరేషన్ ఎదుట నిరసన

ప్రజాశక్తి - కడప అర్బన్

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సమ్మెలో భాగంగా కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో 36 ప్రకారం వేతనాలు పెంచకుంటే సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు. నెల రోజుల నుంచి అనేక రూపల్లో నిరసనలు, ధర్నాలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించు కోవడం లేదని విమర్శించారు. పెరిగిన ధరలు, ఫీజుల భారం వల్ల కుటుంబ పోషణ, ఇంటి బాడుగలు కట్టు కోలేక కార్మికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ఈ నెల 4 వ తేదీన విజయవాడలో జరిగిన ధర్నాలో సమ్మె ప్రకటించినా, ప్రభుత్వానికి వినతిపత్రం ఇచ్చిన పట్టించుకొకపోవడం తో నిరవధిక సమ్మె కు దిగారని తెలిపారు. దీనికి ప్రభుత్వం మే కారణమని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కడర్ స్ట్రెంత్ ఇవ్వాలని, రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, అడిసినల్ వర్కర్స్‌ను ఆప్కాస్‌లోకి చేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని చెప్పారు. సమ్మెలో అమినేటిస్ సెక్రెటరీల తో పని చేపించుకోవాలని చూస్తున్నారని తెలిపారు. నీళ్ల తిప్పడం వల్ల పైప్ లైన్ సమస్యలు వస్తే దాని కమిషనర్ బాధ్యత వహించాలని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. . కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షులు పి.చంద్ర రెడ్డి, మున్సిపల్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్, కోశాధికారి ఎస్.గోపి, సహాయ కార్యదర్శిలు ఎం.ఆనంద రావు, టి.బ్రహ్మ నంద రెడ్డి, మున్సిపల్ నగర అధ్యక్షులు సుంకర రవి, ప్రధాన కార్యదర్శి వై.ఎం.కేశవులు, వాటర్ నాయకులు కె.సుబ్బారాయుడు, గురువయ్య, గోవర్ధన్, చాపయ్య, జయరాం, రాంమోహన్, శ్రీకాంత్, మహేశ్వర రెడ్డి, విజయ్. ప్రసాద్, లోకేష్, జయపుత్రుడు,వెంకట సుబ్బయ్య, శివ, చంద్రాయుడు, యల్లయ్య, గోపాల్, పాలకొండయ్య, శాంతమ్మ, పవన్, ఈశ్వరయ్య, ఈశ్వర్ రెడ్డి, కార్మికులు, సమ్మెకు మద్దతు తెలియజేసిన రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి పాల్గొన్నారు.

కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న బి. మనోహర్

అండర్-16 క్రికెట్ టోర్నీ ప్రారంభం

ప్రజాశక్తి - కడప

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నుంచి ఎసిఎ సౌత్ జోన్ అండర్ - 16 మల్టీ డే క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో కడప, చిత్తూరు జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన కడప జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 38.4 ఓవర్లలో 139 పరుగులకే కుప్పకూలింది. ఆ జట్టులోని లోకేష్ 56, ఫర్హాద్ కాజా లోది 26 పరుగులు చేశారు. చిత్తూరు జట్టులోని తేజేష్ అద్భుతంగా పోలింగ్ ప్రదర్శించి 5, వికెట్లు తీసుకున్నాడు. దినేష్ 3 వికెట్లు తీసుకున్నాడు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన చిత్తూరు జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 51.0 ఓవర్లలో 3 వికెట్లు నష్టానికి 299 పరుగుల భారీ స్కోరు దిశగా పయనిస్తోంది. ఆ జట్టులోని ఎండి షారిక్ అక్తర్ బ్యాటింగ్ లో అద్భుతంగా రాణించాడు. 167 బంతులను ఎదుర్కొని 27 బౌండరీలు, ఏడు సిక్సర్ల సహాయంతో 202 (డబల్ సెంచరీ) పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. తనీశ్వర్ టెండూల్కర్ 46 పరుగులు చేశాడు. కడప జట్టులోని కశ్యప్ రెడ్డి, గైబు చెరో ఒక వికెట్ తీసుకున్నారు.

వై.ఎస్. రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో నెల్లూరు, కర్నూలు జట్ల మధ్య ప్రారంభమైన వేరొక మ్యాచ్ హోరాహోరీగా సాగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించిన కర్నూలు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 74.0 ఓవర్లలో 177 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని దైవిక్ 58, రోహిత్ గౌడ్ 34 పరుగులు చేశారు. నెల్లూరు జట్టులోని సుశాంత్ 4, రిత్విక్ రెడ్డి 3 వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన నెల్లూరు జట్టు మొదటి ఇన్నింగ్స్ లో మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 26.0 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 81 పరుగులు చేసింది. ఆ జట్టులోని పూర్ణ యశ్వంత్ రెడ్డి 26 పరుగులు చేశాడు.

తలపడుతున్న నెల్లూరు, కర్నూలు జట్లు

సన్మానం పొందుతున్న నూతన కార్యవర్గం

లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తృతం

- ఫాస్ట్ డిస్ట్రిక్స్ గవర్నర్ రమేష్‌నాథ్‌రెడ్డి
- అధ్యక్షులుగా డాక్టర్ రంగనాథరెడ్డి

ప్రజాశక్తి -కడప అర్బన్

సమాజంలోని వివిధ వర్గాల మేలును కాంక్షిస్తూ లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందని పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సిహెచ్ రమేష్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని మానస ఇన్ సమావేశ మందిరంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం వైభవంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు అనంతబొట్ల వెంకటసుబ్బయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన రమేష్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ సమాజ సేవలో కడప అన్నమయ్య క్లబ్‌కు ఉమ్మడి జిల్లాలోనే మంచి గుర్తింపు రావడం అభినందనీయమన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ సెక్రటరీ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ బాల్యం నుంచే పిల్లలకు తల్లిదండ్రులు సేవా భావం అలవర్చాలన్నారు. కీలక సందేశం ఇచ్చిన పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జె. రామచంద్ర ప్రకాష్ రావు మాట్లాడుతూ 50 ఏళ్లుగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టామన్నారు. పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ సెక్రటరీ కె. చిన్నపరెడ్డి దిశా నిర్దేశం చేస్తూ సభ్యులందరి సహకారంతో సమాజ సేవలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తామన్నారు. నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఆర్ . రంగనాథరెడ్డి మాట్లాడుతూ అవసరార్థులను ఆదుకోవడమే కాక డ్రగ్స్ తదితర సామాజిక రుగ్మతల నుంచి యువతను విముక్తి చేయడం, పర్యావరణ పరిరక్షణ లాంటి కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. క్లబ్ అధ్యక్షుడిగా డాక్టర్ ఆర్. రంగనాథరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఆదూరి శివ శంకర్ రెడ్డి, ఎస్ ఎండీ బాషా, టీఎస్ గౌరీ శంకర్, కార్యదర్శిగా గునిశెట్టి సాయికుమార్, జాయింట్ సెక్రటరీగా రాఘవేంద్ర వర్మ, కోశాధికారిగా సుబఖ్ తాహిన్, సహ కోశాధికారిగా కొండూరు జనార్ధన్ రాజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూకల కళావతి మరో 15 మంది నూతన సభ్యులుగా చేరారు. గునిశెట్టి శ్రీనివాసులు, బోగాల కొండారెడ్డి, వి.గౌరీ శంకర్, దేవతి రవి పాల్గొన్నారు.

బ్రౌన్ గ్రంథాలయానికి పుస్తకాల బహూకరణ

ప్రజాశక్తి - కడప అర్బన్ : కడప సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాల విశ్రాంత తెలుగు ఉపన్యాసకులు స్వర్గీయ సట్నా నారాయణస్వామి వ్యక్తిగత గ్రంథాలయంలోని 400 పుస్తకాలను ఆయన భార్య సట్నా శాంతకుమారి, కుమారుడు ఉమాకాంత్, కోడలు రాజేశ్వరి, ఇతర కుటుంబ సభ్యులు ఆదివారం సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా.భూతపురి గోపాలకృష్ణశాస్త్రి, గ్రంథాలయ సహాయకులు ఎన్.రమేశ్‌రావు, జూనియర్ అసిస్టెంట్ ఆర్.వెంకట రమణలకు అందజేశారు. ఈ సందర్భంగా సంచాలకులు ఆచార్య జి.పార్వతి మాట్లాడుతూ వారు బహూకరించిన అమూల్యమైన గ్రంథాల్లో రామాయణ ఇన్ ఇండియన్ ఆర్ట్ అండ్ ఎపిగ్రఫీ, టెంపుల్ ఆర్కిటెక్చర్ అండ్ స్కల్ప్చర్ ఆఫ్ నోలంబాస్, జ్కైనిజం, ది ఏన్సియంట్ జియాగ్రఫీ ఆఫ్ ఇండియా, ఎకనమిక్ హిస్టరీ ఆఫ్ అర్లీ ఇండియా వంటి పుస్తకాలు ఉన్నాయని చెప్పారు. అనంతరం దాతలను యోగి వేమన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ వైస్‌ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు, ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య పుత్తా పద్మ అభినందించారు.

ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు

ప్రజాశక్తి - వల్లూరు

మండల పరిధిలోని ఆదినిమ్మాయిపల్లి డ్యాం వద్ద ఎస్‌పి ఆదేశాల మేరకు ప్రమాదక సూచిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ పెద్ద ఓబన్న తెలిపారు. ఆదివారం ఇటీవల డ్యాంలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో సందర్శకులు దిగడానికి వస్తుంటారని, కాబట్టి ప్రమాదక సూచిక బోర్డులు ఏర్పాటు చేశామని చెప్పారు. సందర్శకులు ఈ నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

మాట్లాడుతున్న మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా

కడప ఎమ్మెల్యే మాటలకే పరిమితం

- మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా

ప్రజాశక్తి - కడప

కడప ఎమ్మెల్యే మాటలకే పరిమితం అని, అభివృద్ధి పై దృష్టి ఏ మాత్రం లేదని మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా అన్నారు. ఆదివారం కడప నగరంలో నార్త్ జోన్ విస్తృతస్థాయి సమావేశం నార్త్ జోన్ అధ్యక్షులు బి హెచ్ ఇలియాస్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ కళ్యాణమండపంలో నిర్వహించారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే బలమని వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని చెప్పారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో రానున్న ప్రభుత్వం 2.0లో అందరికీ న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఒక సంవత్సరం పూర్తి చేసుకుంది అన్నారు. కానీ ఇప్పటివరకు ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేకపోయారు అన్నారు. కడప ఎమ్మెల్యే గెలిచిన మరుసటి రోజే 10 కార్లలో రవీంద్రనగర్‌లో వెళ్లి షామీర్య, లా కాలేజ్ బ్రిడ్జిలు ఆరు నెలల్లో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. కానీ ఏడాది దాటుతున్నా ఒక్క ఇటుక కూడా కదలలేదని విమర్శించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన జీవోలు ప్రస్తుతం డేట్లు మార్చి, వాటిని కొత్త జీవోలు చూపిస్తున్నారు అని ఆరోపించారు కడప ఎమ్మెల్యే ప్రచారపోకడలతో కాలం గడుపుతున్నారు అన్నారు. ప్రజల ముదు ఆమె సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో నార్త్ జోన్ అధ్యక్షులు బీహెచ్ ఇలియాజ్, సౌత్ జోన్ అధ్యక్షులు ఐస్క్రీం రవి, వెస్ట్ జోన్ అధ్యక్షులు నాగేంద్ర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శివప్రసాద్, బంగారు నాగయ్య యాదవ్, జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జయచంద్రారెడ్డి, జిల్లా యువజన అధ్యక్షుడు దేవి రెడ్డి ఆదిత్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు టిపి వెంకటసుబ్బమ్మ, జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షుడు గురు సాయి దత్త, మహిళా నాయకులు ఉమామహేశ్వరి, సునీత రెడ్డి, రత్నకుమారి, మల్లేశ్వరి, శివమ్మ, పద్మ, నివేదిత, సుజిత, కమల్‌బి పాల్గొన్నారు.

చేతబడులను నమ్మడం అశాస్త్రీయం

ప్రజాశక్తి - కడప అర్బన్ : రాకెట్ యుగములో చేతబడులను నమ్మడం అశాస్త్రీయమని జెవివి రాష్ట్ర నాయకులు సుబ్బరాజు అన్నారు. ఆదివారం కడప నగరంలోని యుటిఎఫ్ భవనంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభల రెండవ రోజు సమావేశాన్ని ఉద్యమ గీతాలాపనతో ప్రారంభించారు. ఎర్రముక్కపల్లి సర్కిల్ నుంచి సంధ్యా సర్కిల్ వరకు శరీరం వెనుక వైపు కొక్కీలు తగిలించుకొని కారు లాగే కార్యక్రమం నిర్వహించారు. ఎస్‌పి డిగ్రీ కాలేజీ దగ్గర గాలిలో తేలుతూ కూర్చున్న బాల సన్యాసినుల విన్యాసాలను ప్రదర్శించారు. జెవివి నాయకులు, కార్యకర్తలు జెండాలతో సంధ్య సర్కిల్ నుంచి ఎస్‌వి ఇంజినీరింగ్ కళాశాల వరకు ర్యాలీ చేపట్టారు. ఇంజినీరింగ్ కాలేజీ వరకు ర్యాలీ నిర్వహించారు. దీనిలో జె.వి.వి. సభ్యులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. సభకు జె.వి.వి.రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ బి.సురేష్ కుమార్ అధ్యక్షత వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జెవివి జాతీయ ఉపాధ్యక్షుడు బి.విశ్వనాథ మాట్లాడుతూ అంతరిక్షంలోకి రాకెట్ లను పంపుతున్న నేటి కాలంలో చేతబడుల వంటి మూఢాచారాలతో ప్రాణాలను తీయడం వంటి సంఘటనలు నేటి సమాజంలో జరగడం తీవ్రభాధాకరమని తెలిపారు. మేధావులు ముఖ్యంగా ఉపాధ్యాయ, అధ్యాపకులు మూడాచార నిర్మూలనలో ప్రధాన భూమిక పోషించాలని కోరారు. కార్యక్రమంలో జెవివి .రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్.గోపాల్ నాయక్, రాష్ట్ర కోశాధికారి పి.సనావుల్లా, జె.వి.వి.సలహా మండలి సభ్యులు కె.సురేష్ బాబు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాల జెవివి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిపాలనకు ఏడాది పూర్తి

ప్రజాశక్తి - కడప అర్బన్ : ప్రజాస్వామ్య పరిపాలనకు ఏడాది పూర్తయిందని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ వివరించారు. ఆదివారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుతంలో కంటే టిడిపి ప్రభుత్వం పాలనలో ముఖ్యమైన పథకాలకు ఎక్కువ ఖర్చు చేసిందని స్పష్టం చేశారు. ఏడాది పరిపాలనలో చేసిన మంచిని వివరించామని చెప్పారు. పెన్షన్, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, తల్లికి వందనం ద్వారా ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికి డబ్బులు వేశారన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వేల్పుల సుబ్రహ్మణ్యం, మురళి, గుర్రప్ప, భవాని, వీరప్ప పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి- కమలాపురం

కమలాపురం మండలం పెద్దచెప్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళన సభలో ఆదివారం ఒకచోట కలిశారు. నాటి విద్యాబోధన నేర్పిన గురువుల సమక్షంలో వేడుకలలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు స్నేహ పూర్వక పలకరింపులతో స్కూలు ప్రాంగణంలో సందడి నెలకొంది. విద్యార్థులందరూ గురువులను సత్కరించి వారి వద్ద ఆశీస్సులు తీసుకున్నారు.

ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - కడప అర్బన్

మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా అధ్యక్షులు దాసరి రమణయ్య తెలిపారు. ఆదివారం సిఎస్ఐ స్కూల్లో కడప జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ఆఫ్ వైఎస్ఆర్ కడప అన్నమయ్య జిల్లాల ఎక్స్ సర్వీస్ మెన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు, భూ సమస్యలు, కోర్టు విషయాల సొంత సమస్యలు ఎవరికైనా ఉంటే వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈ అసోసియేషన్‌లో కొత్తవారికి కూడా అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. సమావేశంలో ఉపాధ్యక్షులు అజ్మత్ అలీఖాన్, గుర్రప్ప, కోశాధికారి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, డి.బి.గంగన్న, సుబేదార్, నాగరాజు, సుబ్రహ్మణ్యం, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

సమష్టి పోరాటాల ద్వారానే హక్కులు సాకారం

- దూదేకుల సంక్షేమ సంఘం
రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ బాబన్ వెల్లడి

ప్రజాశక్తి - ఒంటిమిట్ట (కడప సిటీ)

దూదేకులు సమష్టి పోరాటాల ద్వారానే హక్కులు సాకారమవుతాయని దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవాధ్య క్షులు బాబన్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లాలోని ఒంటిమిట్ట మండలంలోని హరిత హోటల్‌లో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గగ్గుటూరు రాజా, జిల్లా అధ్యక్షులు సుంకేశుల బాషా అధ్యక్షతన నూర్ బాష్-దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని రాచపల్లికి చెందిన సుభాన్ ప్రారంభోపన్యాసం చేశారు. డాక్టర్ బాబన్ మాట్లాడుతూ టిడిపి అధ్యక్ష హోదాలో ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా విడుదల చేసిన మేనిఫెస్టోలో దూదేకులకు రూ.100 కోట్లతో కూడిన నూర్‌బాషా కార్పొరేషన్ ఏర్పాటు, హైకోర్టులో ఉన్న 4.5 శాతం రిజ ర్వేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఇచ్చిన హామీలను అమలు చేయా లని డిమాండ్ చేశారు. దూదేకులు తమ పిల్లల టిసిల్లో ఇండియన్ ఇస్లామ్ పేరుతో సర్టిఫికెట్లు తీసుకోవాలని తెలిపారు. దూదేకులు సామాజిక, ఆర్థిక, రాజకీయంగా హక్కులు సాధించుకోవాలంటే దూదేకులు మండలాలు, నియోజక వర్గాలు, జిల్లాల వారీగా ఫిల్లర్ల తరహాలో బలంగా, చైతన్యవంతులుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం నూర్‌బాష్- దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పీర్ మహ్మద్ మాట్లాడుతూ దూదేకులు సమిష్టిగా చైతన్యపూరితంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అప్పుడు మాత్రమే దూదేకులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా రాణిం చడం సాధ్యమవుతుందని చెప్పారు. నూర్‌బాష్-దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర మహి ళా అధ్యక్షులు మస్తానమ్మ మాట్లాడుతూ దూదేకులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని తెలిపారు. అనంతరం జిల్లా యువజన అధ్యక్షులుగా కడప నగరా నికి చెందిన నరసింహకుమార్, ఒంటిమిట్ట మండల అధ్యక్షునిగా ఇస్మాయిల్, ఇతర కార్య వర్గ సభ్యులు ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అంతకుముందు దూదేకుల సంఘం నాయకులునాగూర్, కడప బుజ్జి, రిటైర్డు ఎంపిడిఒ కులాయప్ప రాష్ట్రంలోని అన్నమయ్య, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, తిరుపతి, నంద్యాల, గుంటూరు, విజయవాడ తదితర జిల్లాలకు చెందిన దూదేకుల సంక్షేమ సంఘం నాయకులు, కడప జిల్లాకు చెందిన సంఘం నాయకులు రిటైర్డు ఎస్ఐ కుళాయప్ప, రిటైర్డు ప్రిన్సిపాల్ మస్తాన్, రాచపల్లి మాజీ సర్పంచ్ సుబ్బరాయుడు, పగడాల దస్తగిరి, గగ్గు టూరి మౌలాలి, మస్తాన్, బాబయ్యతోపాటు వందలాది మంది సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర గౌరవాధ్యక్షులు మాట్లాడుతున్న డాక్టర్ బాబాన్

దోమకాటుకు దూరంగా ఉంటూ
మలేరియాను నివారిద్దాం

- జోనల్ మలేరియా అధికారి డాక్టర్ సి.జమాల్ బాషా

ప్రజాశక్తి - కడప అర్బన్

ముఖా ముఖి..

వర్షాకాలం ప్రారంభమవుతున్న దృష్ట్యా అనేక రోగాల నుంచి జాగ్రత్త వహించాల్సిన అవసరం ప్రతి వ్యక్తికి ఉంది. జాగ్రత్త వహించడం వల్ల దోమ కాటు నుంచి శరీరాన్ని రక్షించుకునే అవకాశం ఉంటుందని జోనల్ అధికారి (మలేరియా) డాక్టర్ సి.జామల్ బాషా అన్నారు. సాధారణంగా వచ్చే జ్వరాలు వైరస్, బ్యాక్టీరియా, లేదా పరాన్న జీవుల వల్ల వస్తాయి. వీటి గురించి మనం అవగాహన కలిగి ఉండి తగిన జాగ్రత్తలు వహించినట్లయితే సులభంగా దోమ కాటు బారినుంచి శరీరాన్ని కాపాడుకోవచ్చని చెప్పారు. మలేరియా, డెంగీ, చికున్ గున్యా, మెదడువాపు (జపనీస్ ఎన్‌సెఫ్‌లైటిస్) ఎందుకు వస్తుంది, నివారణ చర్యలపై ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో వివరించారు.

మలేరియా ఎలా వస్తుంది?

ప్లాస్మోడియం అనే పరాన్నజీవి ద్వారా ఇన్ఫెక్ట్ అయిన ఆడ అనాఫిలిస్ అనే దోమ కుట్టడం ద్వారా మలేరియా వస్తుంది. ఈ దోమలు మంచినీరు, మురుగు నీటి నిల్వలలో పెరిగి మలేరియా వ్యాధిని వ్యాప్తి చేస్తాయి. ఈ దోమ వాలినప్పుడు ఏటవాలుగా ఉంటుంది.

దేని వల్ల వస్తుంది?

ప్లాస్మోడియం జాతికి చెందిన 4 రకాల పేరసైట్స్ వల్లవస్తుంది. ప్లాస్మోడియ వైవాక్స్, ప్లాస్మోడియం ఫాల్సీపారం, ప్లాస్మోడియం మలేరియా, ప్లాస్మోడియం ఓవెల్ ద్వారా వస్తుంది. ముఖ్యంగా పై రెండు వాటి ద్వారా మలేరియా జ్వరం ఎక్కువగా వస్తుంది.

నివారణ ఎలా?

ఇంటిలోపల నీరు నిల్వ ఉంచిన తొట్లు, ఇతర పాత్రలు మూసి ఉంచాలి. ఇంటిలో ఉన్న నీటి కుళాయి వద్ద నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. శరీరాన్ని పూర్తిగా కప్పివుంచే దుస్తులను ధరించాలి. వారానికి ఒకసారి నీటి తొట్టిలను, ఇతర పాత్రలను శుభ్రంగా కడిగి, తుడిచి మరాల నీరు నింపుకోవాలి.దోమ తెరలను తప్పనిసరిగా వాడాలి. సాయంత్రం 5 నుంచి 6 గంటల సమయంలో తలుపులు, కిటికీలు మూసి ఉంచాలి. మలేరియా సిబ్బందికి సహకరించి ఇంటిలోపల పిచికారి చేయించుకోవాలి. ఇంటిలోపల పనికిరాని చెత్తను ఉంచరాదు.

డెంగీ ఏ విధంగా వస్తుంది?

దోమ కాటు వల్ల ఆకస్మికంగా జ్వరంతో కూడిన కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, కంటి లోపలి భాగంలో నొప్పులు ఉంటే డెంగీ రావచ్చు. ఇది ఆడ ఈడిస్, ఎడిస్ దోమ ద్వారా వ్యాపిస్తుంది. ఈడిస్ దోమపైన తెల్లని చారలు ఉంటాయి. దీనిని టైగర్ దోమ అని కూడా అంటారు. ఈ దోమలు ఇంటి లోపల, ఆవరణంలో ఉంటాయి. పగటిపూట ఎక్కువగా కుడతాయి. ఇవి ఎక్కువ దూరం ఎగరలేవు. డెంగీ వైరస్‌తో ఇన్ఫెక్ట్ అయిన దోమలోనే కాకుండా దోమ గుడ్లలో కూడా ఈ వైరస్ ఉంటుంది. త్వరితగతిన ఎక్కువ మందికి వ్యాధి వ్యాపించే అవకాశం ఉంటుంది. ఈ దోమ మంచినీటిలోనే గుడ్లు పెడుతుంది. డెంగీ కలగజేసే వైరస్ 4 రకాలు ఈ వైరస్ వలన ఒకటి కంటే ఎక్కువ సార్లు డెంగీ వ్యాధి రావచ్చు.

చికున్ గున్యా ఎలా వస్తుంది?

చికున్ గున్యా వైరస్‌తో ఇన్ఫెక్ట్ అయిన ఎడిస్ దోమ కుట్టడం ద్వారా ఈ వ్యాధి వస్తుంది.

ఎలా మొదలవుతుంది?

ఈ వైరస్ ఉన్న ఈడిస్ దోమ కుట్టిన 3 నుంచి 12 రోజుల లోపల చికున్ గున్యా జ్వరం వస్తుంది. జపనీస్ ఎన్‌సెఫ్‌లైటిస్ వ్యాధి మన రాష్ట్రంలో కర్నూల్, చిత్తూరు, నెల్లూరు, కృష్ణా జిల్లాలలో పరిమితమై ఉంది. ఈ నాలుగు జిల్లాలలో ప్రభుత్వం జాతీయ వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం ద్వారా చిన్న పిల్లలకి టీకాలు ఇస్తుంది. జిల్లాలోని చిన్న పిల్లలు తప్పనిసరిగా టీకాను వేయించేటట్లు ఆరోగ్య సిబ్బంది చూడాలి. ఈ నెల 1 నుంచి 31 వరకు డెంగీ నివారణ మాసోత్సవాలు నిర్వహిస్తున్నాం.

కమ్మేస్తున్న ప్లాస్టిక్ భూతం

అమలు కాని నిషేధం-విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగం-నామమాత్రపు తనిఖీలు

కూరగాయల దుకాణాల వద్ద ప్లాస్టిక్ కవర్లతో ప్రజలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ప్లాస్టిక్ భూతం నగరాన్ని పట్టి పీడిస్తోంది. ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలు కనిపిస్తున్నాయి. ప్లాస్టిక్ నిషేధం అమల్లోకి వచ్చి రెండేళ్ల గడిచిన విషయం విధితమే. అయినా ఎక్కడా మార్పు కనిపించడం లేదు. ప్లాస్టిక్ వినియోగంతో అనర్థాలు తప్పవని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నా ఎవరికీ చెవికెక్కడం లేదు. తాజాగా సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వస్తువులు, పాలిథిన్ కవర్లను పూర్తిగా అరికట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. జూట్, క్లాత్ బ్యాగ్‌ల వినియోగాన్ని పెంచాలని, ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. 90 రోజుల్లో రీ సైక్లింగ్, చెత్తను వేరు చేయడంపై పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక ఇవ్వాలని సూచించారు. దీనిపై మున్సిపల్ పరిపాలనా విభాగం కూడా మున్సిపాలిటీలకు ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని సూచించింది. అయితే ఎన్నో ఏళ్లుగా ప్లాస్టిక్‌పై నిషేధం ఉన్నప్పటికీ అమలులో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమవుతోంది. ఈ నేపథ్యంలో అక్టోబరు నాటికే సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధం పూర్తిస్థాయిలో అమలవుతుందా..? సిఎం సంకల్పం నెరవేరుతుండా..? అనేది ప్రశ్నార్థకంగా మారింది.

సర్వం ప్లాస్టిక్ మయం..

స్వచ్ఛభారత్‌లో భాగంగా 2018లో అప్పటి టిడిపి ప్రభుత్వం ప్లాస్టిక్ నిషేధాన్ని అమల్లోకి తెచ్చింది. పల్లె, పట్టణం తేడా లేకుండా ఎక్కడ చూసినా 80 శాతం మేర సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ కవర్ల వ్యర్థాలే దర్శనమిస్తున్నాయి. మురుగుకాలువల్లో నీరు నిలిచిపోవడానికి ప్లాస్టిక్ వ్యర్థాలే కారణమనేది సుస్పష్టం. ప్రస్తుత రోజుల్లో టిఫిన్ షాపులు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలోనూ సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌నే వినియోగిస్తున్నారు. ప్రధానంగా పార్శిల్‌కు వాటినే ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అవి వేడి ఆహార పదార్థాల్లో కలిసి శరీరంలో క్యాన్సర్ కారకాలుగా మారుతున్నట్లు ఇటీవల ఓ అధ్యయనంలో తేలింది. తల్లి గర్భంలోనూ ప్లాస్టిక్ మైక్రో రేణువులు అధికంగా ఉంటున్నాయని తెలిసింది. పుట్టబోయే బిడ్డలపై కూడా ప్లాస్టిక్ ప్రభావం పడుతున్నా క్షేత్రస్థాయిలో వాటి నిషేధం కార్యరూపం దాల్చడం లేదు. భూమిలో కరిగే స్వభావం ప్లాస్టిక్‌కు లేదు. అది భూతాపాన్ని పెంచుతుంది. పర్యావరణానికి తీవ్ర ముప్పు పొంచి ఉన్నా.. ప్లాస్టిక్, పాలిథిన్ కవర్ల నిషేధానికి చర్యలు కానరావడంలేదు. నగరంలో తోపుడు బండ్ల నుంచి దుకాణాల వరకు ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తూనే ఉన్నారు. బార్, దాబాల్లో సైతం ప్లాస్టిక్ గ్లాసులు వాడేస్తున్నారు. కొన్ని దాబాలు, బార్లు పలుచైన గ్లాసులు మద్యం తాగడానికి ఇస్తున్నారు.

16 రకాల ప్లాస్టిక్‌పై నిషేధం..

ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని అంతర్జాతీయంగా పర్యావరణ నిపుణులు హెచ్చరించడంతో ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయి నిషేధం ప్రకటించింది. 16 రకాలైన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులపై కేంద్రం నిషేధం విధించింది. రెండేళ్ల క్రితమే నిషేధం అమల్లోకి వచ్చింది. ప్లాస్టిక్ ముడి పదార్థాలను సరఫరా చేయొద్దని పెట్రో కెమికల్ సంస్థలను సైతం కేంద్రం ఆదేశాలిచ్చింది. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు హెచ్చరించారు. నిషేధించిన ప్లాస్టిక్ వస్తువుల జాబితాలో ఇయర్ బడ్స్, బెలూన్లు, క్యాండీ, ఐస్‌క్రీమ్ కోసం వాడే ప్లాస్టిక్ పుల్లలు, ప్లాస్టిక్ ప్లేట్లు, కప్పులు, గ్లాసులు, ఫోర్కులు, చెంచాలు, కత్తులు, ట్రేలు, ప్లాస్టిక్ స్వీట్ బాక్సులు, ఆహ్వాన పత్రాలు, సిగరెట్ ప్యాకెట్లు, వంద మైక్రాన్ల లోపు ఉండే పివిసి బ్యానర్లు, అలంకరణ కోసం వాడే థర్మాకోల్ వంటివి ఉన్నాయి.

ఆచరణ సాధ్యమేనా..?

ప్రస్తుతం అందుబాటులో ఉన్న ప్లాస్టిక్ వస్తువులు, పాలిథిన్ కవర్లు, ఇతర సామగ్రిని నిషేధించేందుకు వర్తక వ్యాపారులతో సమావేశం నిర్వహించాల్సి ఉంది. అంతేకాకుండా సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను తయారు చేసే యంత్రాలను తక్షణమే బ్యాన్ చేయాలి. ఇప్పటికే నిల్వ ఉన్న సామగ్రిని గుర్తించి స్వాధీనం చేసుకోవాలి. గ్రామస్థాయి నుంచి పట్టణాల వరకు ప్లాస్టిక్ వినియోగంతో జరిగే అనర్థాలపై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాల్సి ఉంది. ఈ చర్యలేవీ చేపట్టకుంటే నిషేధం ఒట్టిమాటగానే మిగులుతుంది. ప్లాస్టిక్‌ను నమ్ముకుని ఎంతో మంది వ్యాపారాలు నిర్వహించుకుంటూ ఉపాధి పొందుతున్నారు. ఇలాంటి వ్యాపారులతో సమావేశమై ప్రత్యామ్నాయ పద్ధతులను అవలంబించాలి. వారి ఉపాధికి ప్రత్యామ్నాయం చూపాలి. లేకుంటే వారి కుటుంబాలన్నీ వీధిన పడే పరిస్థితి వస్తుంది.

ప్రోత్సాహకాలు ప్రకటించనున్న ప్రభుత్వం..

సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్, పాలిథిన్ కవర్లను నిషేధించి జూట్, క్లాత్ బ్యాగ్‌లు వినియోగాలను పెంచుతూ.. అత్యుత్తమ పనితీరు కనబరిచే మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు ప్రోత్సాహకాలు ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అక్టోబరు 2 నుంచి స్వచ్ఛతా అవార్డులు ఇవ్వాలని నిర్ణయించారు. ఆ మేరకు స్థానిక సంస్థలు,డ్వాక్రా సంఘాలు, అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, ఎన్‌జిఒలు, వివిధ స్వచ్ఛంద సంస్థలకు ఆవార్డులు ఇవ్వనున్నారు.

ప్లాస్టిక్ వదిలితేనే ఆరోగ్యం..

ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్ చేసిన వేడి ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా విషవాయువులు శరీరంలోకి చేరుతాయి. ఫలితంగా గ్యాస్ట్రిక్, శ్వాసకోశ సమస్యలతోపాటు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది. వాడి పడేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను తిన్న ఆవులు, బర్రెలు మృత్యువాత పడుతుండడం మనం చూస్తూనే ఉన్నాం. నిషేధిత ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా వదిలేస్తేనే ఆరోగ్యానికి మంచిది. **- డాక్టర్ శరణ్య, పులివెందుల**

ప్రజలు సహకరించాలి..

పులివెందుల మున్సిపాలిటీలో ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేస్తున్నాం. పట్టణంలో తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధిస్తున్నాం. ఇంకా అక్కడక్కడా నిషేధిత ప్లాస్టిక్ వినియోగం జరుగుతున్నట్లు సమాచారం. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ ఆదేశాల అమలులో భాగంగా ప్రజలు సైతం స్వచ్ఛందంగా ప్లాస్టిక్ రహిత సంచులు వినియోగిస్తూ సహకరించాలి. **- రాముడు, మున్సిపల్ కమిషనర్, పులివెందుల**

ఖాళీ స్థలాల్లో పడేసిన వినియోగించిన ప్లాస్టిక్ కవర్లు

దుకాణాదారులతో మాట్లాడుతున్న సిఐ నరేష్‌బాబు

దుకాణాలను తొలగించాలి : సిఐ

ప్రజాశక్తి -ఎర్రగుంట్ల

మండలంలోని చిలమకూరు గ్రామంలో రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసుకున్న దుకాణాలు తొలగించాలని సిఐ నరేష్‌బాబు యజమానులకు సూచించారు. ఎస్‌పి ఆదేశాల మేరకు చిలమకూరులో ఆదివారం సిఐ తన సిబ్బందితో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. రోడ్డుపై ఇరువైపులా దుకాణాలు ముందుకు వచ్చాయన్నారు. రోడ్డు ఇరుకుగా తయారైందన్నారు. ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయన్నారు. తమకున్న స్థలం వరకే దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రోడ్డుపై ద్విచక్ర వాహనాలు, ఆటోలు పార్కింగ్ చేయరాదన్నారు.

ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - వేంపల్లి

పోలీస్ శాఖ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ నరసింహులు హెచ్చరించారు. ఆదివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ప్రింటింగ్ ప్రెస్, ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ సెంటర్ల యజమానులతో సిఐ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేంపల్లెలో రెండు వర్గాల మధ్య రచ్చకు చెందిన ఎలాంటి వివాద అంశాలకు సంబంధించి ఫ్లెక్సీలు వేయవద్దన్నారు. శాంతిభద్రలను కాపాడేలా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. శాంతిభద్రతలను కాపాడానికి ఫ్లెక్సీలను రాజకీయ అంశాలను ముద్రించవద్దని చెప్పారు. దీన్ని ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.

రైతులపై ఎరువుల భారం మోపొద్దు

వైసిపి రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్‌రెడ్డి

ప్రజాశక్తి- వేంపల్లె

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపై ఎరువుల భారం మోపొద్దని వైసిపి జిల్లా రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మస్తాన్‌రెడ్డి కోరారు. ఆదివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం రసాయనిక ఎరువులు పెంచుతుంటే.. రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెక్కినట్లు ఉండడం శోచనీయమన్నారు. ఒక్కో ఎరువుల బస్తాకు రూ.50 నుండి రూ.265 వరకు పెంచిందన్నారు. ఫొటాష్ ఎరువులపైనే రూ.265 పెంచినట్లు చెప్పారు. 10-26-26 ఎరువులపైన రూ.250 పెరిగిందన్నారు. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ మొదలైనప్పటికీ ఇంతవరకు వర్షాలు కురవక రైతులు లబోదిబోమంటుంటే కేంద్ర ప్రభుత్వం మళ్లీ ఎరువులు ధరలు పెంచడం దారుణమన్నారు. ఎరువులకు డిమాండ్ లేని సమయంలో పెంచడం ఏంటని రైతులు వాపోతున్నారని ఆయన చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపై కపట ప్రేమ చూపిస్తున్నాయని విమర్శించారు. ఎరువుల ధరలు తగ్గించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు చేపట్టాలని రైతుల తరపున వైసిపి కోరుతున్నట్లు ఆయన చెప్పారు.

పల్లా కృష్ణ ఆదర్శప్రాయుడు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

యువ సాహితీ (సాహితీ సేవా సమితి) ఆధ్వర్యంలో ఎనిమిదేళ్లుగా పల్లా కృష్ణ అతని తండ్రి దివంగత పల్లా నరసిం హులు జ్ఞాపకార్థం సాహిత్య రంగంలో సేవలు చేసిన వారికి పల్లా జాతీయ పురస్కారం పేరిట అవార్డులు అందించి ప్రోత్సహించడం అభినందనీయమని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చదువుల బాబు తెలిపారు. ఆదివారం స్థానిక అగస్త్యేశ్వరాలయంలో యువ సాహితీ ఆధ్వర్యంలో అవార్డుల ప్రదానోత్సవ సభను ప్రముఖ రచయిత కొమ్మిశెట్టి మోహన్ అధ్యక్షతన నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ రచయిత, సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్ రచించిన మంటల స్నానం పుస్తకానికి పల్లా జాతీయ పురస్కారం లభించింది. ఆ మేరకు ఆయన దంపతులను సన్మానించారు. ప్రముఖ న్యాయవాది సివి.సురేష్ పుస్తక సమీక్ష చేశారు. కార్యక్రమంలో కొనిరెడ్డి ఫౌండేషన్ అధినేత కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, రచయిత దస్తగిరి, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.


సన్మానం పొందుతున్న సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్ దంపతులు

ఉత్సవ విగ్రహాల్లా విశ్వవిద్యాలయాలు

విలేకరులతో మాట్లాడుతున్న పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలు ఉత్సవ విగ్రహాల్లా తయారైనట్లు పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిధులు, సిబ్బంది కొరత కారణంగా రాష్ట్రంలో ఉన్నత విద్య నిర్వీర్యం కావడంతోపాటు పడకేసిందని చెప్పారు. రాష్ట్రంలో 17 విశ్వ విద్యాలయాలు ఉండగా 9 విశ్వవిద్యాలయాలకు వైస్ ఛాన్సలర్లు లేరన్నారు. విశ్వ విద్యాలయాలలో 474 ప్రొఫెసర్ల పోస్టులు, 859 అసోసియేటెడ్ ప్రొఫెసర్ల పోస్టులు, 2,147 అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. కడప జిల్లాలోని ఒక్క యోగి వేమన విద్య విద్యాలయంలోనే 36 ప్రొఫెసర్లు, 42 అసోసియేటెడ్, 82 అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. 2008 నుంచి నియామకాలు లేవన్నారు. ఫలితంగా ఉన్నత విద్యలో నాణ్యత ప్రమాణాలు క్షీణించాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అధ్యాపకుల ఖాళీలు భర్తీ చేయని కారణంగా యుజిసి, రూసా నిధులు రాలేదన్నారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బందితో కాలం వెల్ల బుచ్చుతున్నారని చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్పులు, మెస్ చార్జీల కింద రూ.6,400 కోట్ల బకాయిలు పేరుకు పోయినట్లు వివరించారు. కళాశాల యాజమాన్యాలు సిబ్బందికి జీతాలు ఇవ్వలేక, కరెంటు బిల్లులు కట్టలేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థుల మీద ఒత్తిడి చేస్తున్నారని, సర్టిఫికెట్లు లేని కారణంగా విద్యార్థులు ఉన్నత చదవలేక ఉద్యోగాలకు పోలేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, ఈబిసి వర్గాల విద్యార్థులకు కూడా ఉచితంగా ఉన్నత విద్య అందించాలన్న ఉద్దేశంతో 2008లో కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్పులు పథకాన్ని ప్రారంభించిందని చెప్పారు. కాని దురదృష్టవశాత్తూ ప్రైవేట్, ఎయిడెడ్ ఫీజు కాలేజీలలో చదివే విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్‌షిప్ పథకం వర్తించదని 2020 డిసెంబర్ 25న వైసిపి ప్రభు త్వం జీవో 77 జారీ చేసిందన్నారు. దీని వలన పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యారని పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలైందన్నారు. తెలంగాణా, పొరుగు రాష్ట్రాలలో నెల కిందటే డిగ్రీ ప్రవేశాలు పూర్తయ్యాయని, మన రాష్ట్రంలో ఇప్పటివరకూ డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమే కాలేదన్నారు. విశ్వ విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 3,480 అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న 9 వైస్ ఛాన్సలర్ల పోస్టులు భర్తీ చేయాలని కోరారు. రూ.6,400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరారు. జీవో 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల ప్రక్రియ వెంటనే ప్రారంభించాలన్నారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ సమన్వయ కర్త ధృవకుమార్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, వేంపల్లె, వేముల మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ, వెంకటేష్, అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, వేమయ్య, బద్రి, మాస్, సాయి పాల్గొన్నారు.

జనాభా ప్రాతిపదికన బిసిలకు ప్రాతినిధ్యం ఇవ్వాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

జనాభా ప్రాతిపదికన బిసిలకు ప్రాధాన్యత ఇవ్వాలని రిజర్వేషన్ల ఎంప్లాయిస్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పోతుల నాగరాజు కోరారు. ఆదివారం పాత బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి, రిజర్వేషన్ల పరిరక్షణ సమితి, రిజర్వేషన్ల ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టే బహుజన ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని రంగాలలో వాటా కావాలన్నారు. చట్టసభలలో బిసిలకు 44 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. విద్య, ఉద్యోగాలలో, స్థానిక సంస్థలలో, ప్రయివేట్, కార్పొరేట్ సంస్థలలో బిసిలకు రిజర్వేషన్ కోసం అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు, దళిత, గిరిజన సంఘాలు మద్దతుగా నిలవాలని కోరారు. ఇందుకోసం బిసి నాయకులు ప్రతి ఒక్కరూ తమ గళం విప్పాలన్నారు. బహుజన ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సన్మానం కార్యక్రమం ఆగష్టు 3న అనంతపురం జిల్లా కేంద్రంలోని లలిత కళా పరిషత్‌లో జరుగనుందన్నారు. బహుజన విద్యావంతులు, మేధావులు, ఉద్యోగులు, కళాకారులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బిసి విషయాన్ని మరిచిపోయారన్నారు. టిడిపి కూడా బిసిల మనుగడ కోసం పాటుపడలేదని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను విడుదల చేస్తున్న బిసి సంఘాల నాయకులు

కార్మికులకు మద్దతు తెలుపుతున్న ఇర్ఫాన్‌బాషా

కార్మికులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఇర్ఫాన్ బాషా కోరారు. సిఐటియు పిలుపుమేరకు నెల రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు వివిధ రూపాలలో నిరసన తెలియజేస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం కార్మికులకు మద్దతుగా ఇర్ఫాన్ బాషా శిబిరంలో బైఠాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నాన్ పిహెచ్ వర్కర్లు తమ వేతనాలను పెంచాలని కోరుతూ నెల రోజులుగా నిరసన తెలియజేస్తున్నారని తెలిపారు. గత క్యాబినెట్ మీటింగ్‌లో ఇంజినీరింగ్ వర్కర్ల వేతనాలు పెంపు విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం శోచనీయమన్నారు. గత అర్ధరాత్రి నుంచి నీటి సరఫరా సిబ్బంది, లైటింగ్ వర్కర్లు, ఇతర ఇంజినీరింగ్ సెక్షన్ వర్కర్లు విధులను బహిష్కరించి శాశ్వతంగా సమ్మెలోకి వెళ్లారన్నారు. కార్మికులకు కాంగ్రెస్ పార్టీ మద్దతుగా నిలుస్తోందన్నారు. సిఐటియు గౌరవాధ్యక్షులు విజయ్‌కుమార్ మాట్లాడుతూ కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గోసంగి వెంకటసుబ్బారెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

సమస్య పరిష్కరించి ఉంటే ఆందోళన చేయాల్సిన అవసరం ఉండేది కాదు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

పెద్దిశెట్టిపల్లె గ్రామ రోడ్డు సమస్యను పోలీ సులు పరిష్కరించి ఉంటే గ్రామస్తులు ఆందోళనకు గురికా వలసిన అవసరం ఉండేది కాదని సిపిఎం పట్టణ కార్య దర్శి సత్యనారాయణ తెలిపారు. ఆదివారం ఆయన విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ పెద్దశెట్టిపల్లి ఎస్సీ కాలనీ పబ్లిక్ రోడ్డుకు సంబంధించి పంచాయతీ అధికా రులు రోడ్డుకు అడ్డంగా కట్టిన గోడను తొలగించాలని గోడ కట్టిన వారికి నోటీస్ ఇచ్చారని తెలిపారు. మళ్లీవారే ఈనెల 2న అది పబ్లిక్ రోడ్డు ప్రజలందరూ తిరగవచ్చని స్పష్టంగా డీఎస్పీకి తాలూకా పోలీసులకు లెటర్ ఇచ్చినా, అది పాత లెటర్ కొత్తది తీసుకురండి ఉన్నారని తెలిపారు. పాతదైనా, కొత్తదైనా రోడ్డులో మార్పు రాదు. తిరగవద్దని బెదిరించడం నీ భర్త ఉద్యోగం లేకుండా చేస్తామనడం బెదిరింపు కాదా అని ప్రశ్నించారు. కొలతలు వేయమని రెవెన్యూ కార్యాలయానికి పంపామని చెప్పడం కాలయాపన, ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం కాదాని ప్రశ్నించారు. తాలూకా ఎస్ఐలు అరుణ్‌రెడ్డి, రాజు పలు సమస్యలపై స్పందించలేదని వివరించారు. సమస్యలు పరిష్కరించకపోతే ప్రజలు శాంతితో ఎలా జీవిస్తారని సత్యనారాయణ ప్రశ్నించారు. తాలూకా పోలీసులు సమస్యల పట్ల సాను కూలంగా స్పందించాలని కోరారు. ఆటో యూనియన్ కార్యదర్శి శేఖర్, డివైఎఫ్ఐ కార్యదర్శి విశ్వనాథ్ పాల్గొన్నారు.

అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ఎన్నికపత్రాలను అందిస్తున్న పరిశీలకులు

ఎపి ఎన్‌జిజిఒ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

మైదుకూరు తాలూకా ఎపి ఎన్‌జిజిఒ ఎన్నికలు ఆదివారం ఏకగ్రీవంగా జరిగాయి. ఎన్నికల అధికారిగా జిల్లా ఎపి ఎన్‌జిజిఒ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, సహాయ ఎన్నికల అధికారిగా రాజశేఖర్, అబ్జర్వర్‌గా జిల్లా కార్యదర్శి రవికుమార్ వ్యవహరించారు. కడప జిల్లా అధ్యక్షుడు బలపనూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రశాంతంగా నిర్వహించారు. మైదుకూరు తాలూకా ఎపి ఎన్‌జిజిఒ అధ్యక్షులుగా గజ్జల చంద్రమౌళి, కార్యదర్శిగా మాచనూరు రాఘవయ్య, కోశాధికారి లక్కినేని బాబు, ఉపాధ్యక్షులుగా పెంచల్‌రెడ్డి, రాజన్న, గురుప్రసాద్, మేరీ సువర్ణ, సంయుక్త కార్యదర్శులుగా డాక్టర్ వి.సుధ, పద్మావతి, మునెయ్య, పివి.రామగుప్తా, తులసమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్ ఎన్నికైన సభ్యులను అభినందించారు. తిమ్మారెడ్డి, బాలపుల్లయ్య, నిత్య పూజయ్య, పద్మనాభం, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉషాకిరణ్ విద్యార్థి ట్రిపుల్‌ఐటికి ఎంపిక

ప్రజాశక్తి - వేంపల్లె

పూనేటి తేజేష్

ఆర్జీయూకేటి పరిధిలోని ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటికి ఉషాకిరణ్ పాఠశాల విద్యార్థి పూనేటి తేజేష్ ఎంపికైనట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ బిఎస్.రమణారెడ్డి తెలిపారు. ఆర్జీయూకేటీ యూనివర్సిటీ రెండవ జాబితాను విడుదల చేసింది. ఉషాకిరణ్ పాఠశాలకు చెందిన పూనేటి తేజేష్‌కు పదో తరగతిలో 593 మార్కులు సాధించడంతో రెండవ జాబితా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా బిఎస్.రమణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం విద్యార్థి పూనేటి తేజేష్‌ను అభినందించారు.

అనారోగ్య మహిళకు ఆర్థికసాయం

ప్రజాశక్తి - చాపాడు

ఆర్థికసాయం అందజేస్తున్న రవిశంకర్‌రెడ్డి

మైదుకూరు పట్టణం ప్రొద్దుటూరు రోడ్డులోని దర్గా వీధిలో నివాసం ఉండే నాగులగండ్ల రమణమ్మ అనే అనారోగ్య మహిళకు ఆదివారం వైసిపి యువ నాయకులు రాచమల్లు రవిశంకర్‌రెడ్డి రూ.20వేలు ఆర్థికసాయం చేశారు. కొన్ని నెలలుగా రమణమ్మ అనార్యోగంతో బాధపడుతున్నారు. ఈ మధ్యకాలంలో ఆమెకు రెండు పెద్ద శస్త్రచికిత్సలు జరిగాయి. విషయం తెలుసుకున్న రాచమల్లు రవిశంకర్‌రెడ్డి ఆదివారం ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించి, తక్షణ సహాయం కింద వైద్య ఖర్చులకుగాను రూ.20వేలు ఆర్థికసాయాన్ని అందజేశారు. తన ఆరోగ్య విషయం తెలిసిన వెంటనే మానవతా దృక్పథంతో ఆర్థికసాయం చేసిన రవిశంకర్‌రెడ్డికి రమణమ్మ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

17న చలో విజయవాడకు తరలిరావాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

ఎస్సీ వర్గీకరణ విజయం తెలుగు రాష్ట్రాల మాదిగ అమర వీరులకు అంకితం చేస్తూ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ ఆధ్వర్యంలో ఈనెల 17న నిర్వహిస్తున్న చలో విజయవాడ మాదిగల విజయోత్సవ సభకు తరలి రావాలని ఎపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లయ్య మాదిగ పిలుపునిచ్చారు. స్థానిక పాత బస్టాండ్‌లోని బస్సు షెల్టర్‌లో ఆదివారం ఎల్లయ్య ఆధ్వర్యంలో మాదిగల విజయోత్సవ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, ఉద్యోగాల్లో మాదిగలకు 7శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణాలర్పించిన వారి కుటుంబాలకు రూ.25 లక్షలు పరిహారం అందించాలన్నారు. దళిత, గిరిజన ఇళ్లకు ఇస్తున్న ఉచిత విద్యుత్ 200 యూనిట్లను 400 యూనిట్లకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జయరాం, ఓబులేసు, గంగయ్య, బాలాంజనేయులు, పెంచలయ్య పాల్గొన్నారు.

మెస్ ఛార్జీలు పెంచాలి

ప్రజాశక్తి - పొద్దుటూరు

బీసీ హాస్టళ్లల్లో మెస్ ఛార్జీలు పెంచాలని ఓబీసీ విద్యార్థి సంఘం పట్టణ అధ్యక్షులు నరేష్ కోరారు. స్థానిక బీసీ కళాశాల వసతి గృహంలో నరేష్ ఆకలి కేకల పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.35 ఒక రోజుకు ఏ విధంగా సరిపోతాయో రాష్ట్ర ప్రభుత్వమే చెప్పాలన్నారు. వెనుకబడిన విద్యార్థులకు వసతిగృహాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. మరమ్మతులు చేయించాలన్నారు.

సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రభుత్వ పథకాలు గురించి వివరిస్తున్న టిడిపి నాయకులు

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి ముఖ్య మంత్రి చంద్రబాబుతోనే సాధ్య మని మండల ఐటీడీపీ అధ్యక్షు లు చిత్రాల ఏసుపాదం అన్నా రు. ఆదివారం మండల పరిధి లోని మిడుతూరు గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ మాజీ చైర్మన్ ఇట్టేం శ్రీరాములు యాదవ్, వెన్నుపూస ఓబులరెడ్డి పాల్గొన్నారు.

పంటల బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - లింగాల

ఖరీఫ్‌లో సాగుచేసిన పంటలకు ప్రధాన మంత్రి పసల్ వాతావరణ ఆధారిత పంటల బీమా పథకానికి మండల పరిధిలోని ఉద్యాన పంటల రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఉద్యానశాఖ అధికారి రాఘవేంద్రారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15లోగా సంబంధిత ఉద్యానశాఖ కార్యాలయం, సిఎస్‌సి సెంటర్లు, రైతు సేవా కేంద్రంలోకాని నమోదు చేసుకోవచ్చన్నారు. ఈనెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు

IN THE COURT OF THE HON'BLE IV ADDL., JUNIOR CIVIL JUDGE-CUM-SPECIAL MOBILE COURT, KADAPA.

O.S. No. 366/2023

Andhra Pragathi Grameena Bank, Represented by its Chief Manager, Jayanagar Colony Branch, Kadapa city.
...Plaintiff

Vs.

1) Danaboina Peddi Raju, S/o. Danduboina Nageswar Rao, Hindu, aged about 55 years, Business, residing at D.No. 39/387, Vivekananda Nagar, Kadapa city.
2) Thummaluru Venkata Sai Kumar, S/o. Late T. Venkata Subbaiah, Hindu, aged about 28 years, Business, residing at D.No. 749-4, NGO Colony, Kadapa city. **...Defendants**

NOTICE TO DEFENDANT No.1

Please take notice that the Hon'ble Court has ordered for notice to the defendant No.1 to appear on 30-07-2025 at 10:30 A.M. in the above Court, failure to appear by you the matter will be decided exparte.

//BY ORDER OF THE HON'BLE COURT//
Sd/- B. SYAM SUNDER
Advocate for plaintiff, KADAPA

IN THE COURT OF THE HON'BLE IV ADDL., JUNIOR CIVIL JUDGE-CUM-SPECIAL MOBILE COURT, KADAPA.

O.S. No. 521/2022

Andhra Pragathi Grameena Bank, Represented by its Senior Manager, Nagarajupeta Branch, Kadapa.
...Plaintiff

Vs.

1) Angajala Chenna Krishna, S/o. A. Chinnanna, Hindu, aged about 47 years, Business, residing at D.No. 5/73, Mutharasupalli, Chinna Chowk, Kadapa city.
2) Pagidi Yellaiah, S/o. Yerikalaiah, Hindu, aged about 59 years, Business, residing at D.No. 1/81, Chinna Chowk, Kadapa city.
3) Tupakula Rameeja Bee, W/o. T. Mahaboob Basha, Muslim, aged about 38 years, residing at D.No. 7/964, M.J. Kunta, Kadapa city. **....Defendants**

NOTICE TO DEFENDANT No.1

Please take notice that the Hon'ble Court has ordered for notice to the defendant No.1 to appear on 17-07-2025 at 10:30 A.M. in the above Court, failure to appear by you the matter will be decided exparte.

//BY ORDER OF THE HON'BLE COURT//
Sd/- B. SYAM SUNDER
Advocate for plaintiff,